ఫొటోగ్రాఫర్స్ సొసైటీ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలంలోని ఫొటోగ్రాఫర్స్ సర్వీస్ సొసైటీ నూతన కార్యవర్గంను గురువారం కవిటిలో ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. అధ్యక్షులుగా ఆరంగి. గోపి, ఉపాధ్యక్షులుగా బల్ల అశోక్, కార్యదర్శిగా వెంకటేష్ ఉప కార్యదర్శిగా రాము, కోశాధికారిగా ఆనంద్, గజపతిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఇచ్ఛాపురం సీనియర్ ఫొటోగ్రాఫర్ మురళీపండా మాట్లాడుతూ ఇది టెక్నికల్ డెవలప్ కోసం నిరంతర వర్క్ షాపులతో ఫొటోగ్రఫీ, వీడియో ఎడిటింగ్, ఆల్బమ్ డిజైనింగ్ వంటి అనేక అంశములపైన నిరంతరం శిక్షణ ఇస్తూ ప్రతీ ఫొటోగ్రాఫర్ వ్యక్తిగంతగా అభివృద్ధి చెందేందుకు ఈ కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫొటోగ్రఫీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

విశాలాంధ్ర-శ్రీకాకుళం: భవిష్యత్తు తరాలకు ప్లాస్టిక్ రహిత సమాజాన్ని అందించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత అని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2025, వనమహోత్సవం సందర్భంగా శ్రీకాకుళంలో జరిగిన భారీ ర్యాలీని కింజరాపు రామ్మోహన్‌నాయుడు జెండా ఊపి ప్రారంభించారు. పాత్రునివలస ఫ్లైఓవర్ నుండి సాగిన ఈ ర్యాలీ అనంతరం, జిల్లాలో ఒక్కరోజులో 6 లక్షల మొక్కలు నాటే కార్యక్రమానికి ఆయన శ్రీకారం చుట్టారు. మొక్క మానవాళి మనుగడకు జీవాధారం పర్యావరణ, అటవీ, శాస్త్ర మరియు సాంకేతిక విభాగం సంయుక్తంగా పాత్రునివలస ట్యాంక్ వద్ద ఏర్పాటు చేసిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనల మేరకు నేడు జిల్లాలో 6 లక్షల మొక్కలు నాటే బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. "మొక్క మానవాళి మనుగడకు జీవాధారం అని, మన భావితరాలకు ప్రాణవాయువు అందించాలంటే ప్రతి ఒక్కరూ తమ నివాస పరిసరాల్లో మొక్కలు నాటి దాన్ని సంరక్షించే బాధ్యత మనదే" అని ఆయన ఉద్ఘాటించారు. మనం చేసే ప్రతి పని పర్యావరణానికి మేలు చేసేదిగా ఉండాలన్నారు. ప్లాస్టిక్ రహిత వస్తువులు వినియోగించే విధంగా తోటివారిలో చైతన్యం తీసుకురావాలని అన్నారు. ప్లాస్టిక్ వినియోగం, శానిటేషన్ పై ప్రజల్లో అవగాహన పెరిగినప్పటికీ, దానిని మరింత పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను ఆయన తిలకించారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ, మొదటిసారిగా అన్ని శాఖల సమన్వయంతో జిల్లాలో 6 లక్షల మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. "ప్లాస్టిక్ వద్దు" అనే నినాదంతో అందరూ ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలని కోరారు. ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా మానసిక ఉల్లాసం, ఆరోగ్యం బాగుంటాయని సూచించారు. మొక్కలు నాటే కార్యక్రమం నిరంతరం జరుపుకునేలా అందరూ భాగస్వాములు కావాలని, మనం చేపట్టే పనులు మన పిల్లలు ఆదర్శంగా తీసుకుని వారిలో మొక్కలు నాటాలనే సంకల్పం కలుగుతుందని అన్నారు.

శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనల మేరకు ఈరోజు జిల్లాలో 6 లక్షల మొక్కలు నాటడానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. చెట్లు విరివిగా ఉండడం ద్వారా మంచి వాతావరణం కలుగుతుందని, మొక్కలు నాటడమే కాదు వాటి సంరక్షణ బాధ్యత కూడా తీసుకోవాలని అన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఏర్పాటు చేసిన చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఈఈ కరుణ, మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు, మహిళా శిశు

సంక్షేమ అధికారిణి శాంతిశ్రీ, జిల్లా అటవీశాఖ అధికారి ఎస్ వెంకటేష్, శ్రీకాకుళం రెవెన్యూ డివిజనల్ అధికారి సాయి ప్రత్యూష, పాత్రునివలస ప్రెసిడెంట్, తెలుగు యువత సమన్వయకర్త మెండ దాసు నాయుడు, స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులు వెంకటస్వామి, కొమ్ము రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సేవలు అమోఘమన్నారు. మొక్కను నాటడమే కాకుండా, వాటి సంరక్షణ బాధ్యత కూడా చేపట్టాలన్నారు. జోన్ చైర్మన్ లయన్ పొన్నాడ రవి కుమార్, మెంటార్ నటుకుల.మోహన్, డిసి. బాడాన. దేవభూషణ్, నూతన ఉపాధ్యక్షురాలు డా.పైడి సింధూర మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా పర్యావరణం గురించి అవగాహన కల్పించే వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని, మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించడం, నీటిని ఆదా చేయడం, వాయు కాలుష్యాన్ని తగ్గించడం వంటి అవగాహన కార్యక్రమాలు తరచుగా నిర్వహిస్తే, పర్యావరణ మార్పులు చూడవచ్చున్నారు. ప్లాస్టిక్ వద్దు, పర్యావరణానికి గుడ్డ సంచులు ముద్దని, గుడ్డ సంచులను జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అందరికీ అందించారు.

శ్రీకాకుళం టౌన్: ప్రకృతిని పరిరక్షించేందుకు ఒక్కరోజే, ఒక పెద్ద హరిత కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని, ప్రతీ పౌరుడూ ఈ రోజు ఒక మొక్కను నాటి, దేశ పరిరక్షణలో భాగం కావాలన్నారు. శ్రీకాకుళం జిల్లాలో ప్రకృతి పరిరక్షణకు కట్టుబడి, ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఒక్కరోజే ఐదు లక్షల మొక్కలు నాటే బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఈ రోజు ఆయన అధికారనివాసంలో లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యంలో మొక్కలను నాటిననంతరం తెలిపారు. లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, సేవలకు ఎప్పుడూ ముందువరుసలో ఉంటారని, వారి సేవలు అమోఘమన్నారు. మొక్కను నాటడమే కాకుండా, వాటి సంరక్షణ బాధ్యత కూడా చేపట్టాలన్నారు. జోన్ చైర్మన్ లయన్ పొన్నాడ రవి కుమార్, మెంటార్ నటుకుల.మోహన్, డిసి. బాడాన. దేవభూషణ్ , నూతన ఉపాధ్యక్షురాలు డా.పైడి సింధూర మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా పర్యావరణం గురించి అవగాహన కల్పించే వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని, మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించడం, నీటిని ఆదా చేయడం, వాయు కాలుష్యాన్ని తగ్గించడం వంటి అవగాహన కార్యక్రమాలు తరచుగా నిర్వహిస్తే, పర్యావరణ మార్పులు చూడచ్చున్నారు. ప్లాస్టిక్ వద్దు, పర్యావరణానికి గుడ్డ సంచులు ముద్దని, గుడ్డ సంచులను జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అందరికీ అందించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ నూతన కార్యదర్శి టెక్కం.రాంగోపాల్, కోశాధికారి బి.

కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

రణస్థలం: ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని గురువారం రణస్థలం తాసిల్దార్ కార్యాలయం, లావేరు మండలంలో ఉన్న హై స్కూల్లో ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు మొక్క నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవులను కాపాడుకోవాలని, జలవనరులను సంరక్షించుకోవడం మన కర్తవ్యమన్నారు. అందుకే ప్రభుత్వం పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టిందన్నారు. దీనిలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో ముప్పిడి సురేష్, లంక శ్యామలరావు, డీజీఎం ఆనందరావు, పిసిని జగన్నాథ నాయుడు, పిన్నింటి బానోజీ నాయుడు, లంక ప్రభాకర్, లుకలాపు అప్పలనాయుడు, బర్నాల దుర్గారావు, తోటయ్య దొర, మీసాల వెంకటరమణ తదితర నాయకులు, కార్యకర్తలు మరియు మండల అధికారులు పాల్గొన్నారు.

పలాస: పర్యావరణ పరిరక్షణ, పచ్చధనం కోసం ప్రతీ ఒక్కరూ బాధ్యతగా తీసుకొని భావితరాలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించాలంటే అందరూ చైతన్యంతో మందుకు వచ్చి విరివిగా మెక్కలు నాటాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. గురువారం పలాస జూనియర్ కళాశాల మైదానంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని మెక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఒక మెక్క నాటి దానిని సంరక్షిస్తే భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడిపి నాయకులు పి.విఠల్, మల్లా శ్రీనివాస్, రవిశంకర్ గుప్తా, సప్ప నవీన్, గాలి క్రిష్ణారావు, అంబటి క్రిష్ణమూర్తి, కమీషనర్ ఎన్.రామారావు తదితరులు పాల్గొన్నారు. అదే విదంగా పలాస ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఎంపిడిఓ ఎన్.వసంతకుమార్ తో పాటు సిబ్బంది కార్యాలయం ఆవరణలో మెక్కలు నాటారు. ఎంఆర్ పి భవనం వద్ద ఎంఇఓ శ్రీనివాసరావు, సిబ్బంది అమ్మ పేరుతో మెక్కలు నాటడం అనే కార్యక్రమాన్ని విన్నూతంగా చేపట్టి, యూట్యూబ్ లింక్ ను అందరికి షేర్ చేసి విద్యార్థిని, విద్యార్థులు వీక్షించే విదంగా చేయాలని కోరారు.

రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

విశాలాంధ్ర-మందస: రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. గురువారం మండలం బాలిగాం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు రాయితీ పై విత్తనాలు ఎరువులు అందజేసారు. ప్రపంచ పర్యావరణం దినోత్సవం సందర్భంగా మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అందజేసిన మొక్కలను దున్నూరు మరియు బాలిగాం గ్రామంలో ఎమ్మెల్యే శిరీష మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమణమూర్తి, ఏ పీ ఓ హరికృష్ణ ,జి కే నాయుడు, భావన దుర్యోధన, దాసరి తాతారావు, రట్టి లింగరాజు,లబ్బ రుద్రయ్య, తమిరి భాస్కరరావు,సాలిన మాధవరావు, ముంజేటి చంద్రశేఖర్, ముదుముంచి నవీన్ కుమార్, మామిడి తాతారావు,మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు బాలిగాం గ్రామంలో రైతులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

18వ వార్డులో రూ.23 లక్షలతో అభివృద్ధి పనులు

విశాలాంధ్ర-పలాస: పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 18వ వార్డులో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష సహకారంతో రూ.23 లక్షలతో పలు అభివృద్ధి పనులకు గాను నిధులు మంజూరైనట్లు వార్డ్ ఇంచార్జ్ హనుమంతు మురళీమోహన్ దొర తెలిపారు. మారుతీ నగర్ మంకీనమ్మ గుడి చంద్రశేఖర్ ఇంటి నుండి సనపల గణపతి ఇంటి వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి 5 లక్షల రూపాయలు, రోటరీ నగరులో గల కలింగ నగరు సీసీ కాలువ నిర్మాణానికి ఐదు లక్షలు,అంబటి సోమయ్య ఇంటి నుండి పాత సీసీ రోడ్డు వరకు కాలువ,అలాగే లక్కోజు ధర్మారావు వీధిలో సీసీ కాలువ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు, మారుతీ నగర్ బొడ్డపాడు లక్ష్మీనారాయణ ఇంటి నుంచి మల్ల పూర్ణచంద్రరావు ఇంటి వరకు సిసి రోడ్డు కాలువ నిర్మాణానికి 2,20,000, రోటరీ నగరు ఒకటో లైను ఏ సోమయ్య ఇంటి నుండి సూది కొండ రోటరీ నగరు మెయిన్ రోడ్డుకు 8 లక్షల రూపాయలతో మున్సిపాలిటీ నిధులు మంజూరు అయ్యాయి. 18 వ వార్డు అభివృద్ధికి సంబంధించి త్వరిత గజనా స్పందిస్తూ నిధులు మంజూరు చేస్తున్న ఎమ్మెల్యే గౌతు శిరీష కు కూటమి నేతలు లక్కోజు ధర్మారావు,మూల కామేశ్వరరావు, వీరఘట్టపు వెంకట్రావు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

వరి విత్తనాలను ఎమ్మెల్యే ఎంజీఆర్ పంపిణీ

విశాలాంధ్ర -హిరమండలం: ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ కావడంతో వ్యవసాయాధికారులు ఎల్లవేళలా రైతులకు అందుబాటులో ఉండాలని పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు వ్యవసాయ అధికారులును ఆదేశించారు. గురువారం మండలంలో హిరమండలం 1 సచివాలయవద్ద విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గోవిందరావు పాల్గొన్నారు. రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సకాలంలో విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు అందుబాటులో ఉంచాలని రైతులు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తెలియజేశారు. అదేవిధంగా స్థానిక రైతులు సమస్యలపై అధికారులు ఎమ్మెల్యేకు విన్నవించగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే అతి తక్కువ సమయంలో సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ తూలుగు మేనక, టీ తిరుపతి రావు మాస్టర్, మండలటీడీపీ అధ్యక్షులు యాళ్ల నాగేశ్వర రావుఏవో బి సంధ్య, ఏడీ బి రాజ గోపాల్ రావు, ఎం ఈ ఓ కే రాంబాబు, ఎంపీడీఓ ఆర్ కాళీ ప్రసాద్, ఈఓ పి ఆర్ డి డి గోవిందరావు, పట్టణ టీడీపీ అధ్యక్షులు లాడే శ్రీకృష్ణ, ఎం జి ఆర్ యువ సేన అధ్యక్షులు పోతురాజు శ్రీధర్, పిన్నింటి అప్పన్న రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్ లు, రైతులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జీడి పరిశ్రమలు వెంటనే తెరిపించాలి

కాష్యూ లేబర్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్

విశాలాంధ్ర-పలాస: పలాస పరిసర ప్రాంతంలో మొత్తం జీడి పరిశ్రమలు ఆకస్మికంగా బంద్ చేయడం వల్ల కార్మికులు ఉపాధి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పరిశ్రమలు వెంటనే తెరిపించాలని కాష్యూ లేబర్ అసోసియేషన్ నాయకులు శిస్టు గోపి,అంబటి ఆనంద్,సీఐటీయూ నాయకులు ఎన్ గణపతి పి లక్ష్మి లు డిమాండ్ చేశారు.గురువారం లేబర్ కాలనీలో జరిగిన సమావేశం లో వారు మాట్లాడుతూ అనుమతులు లేకుండా పరిశ్రమలు బంద్ చేయడం చట్ట విరుద్ధం అని అన్నారు. పప్పుకు ధర లేదు కాబట్టి బందుకు పిలుపు ఇచ్చినట్లు పరిశ్రమల యాజమాన్యాలు చెప్పడం సరైనది కాదని అన్నారు. లాభాలు వచ్చినపుడు కార్మికులకు ఇన్సెంటివ్ ఏమీ ఇవ్వడం లేదని తెలిపారు. నష్టాలు పేరుతో పరిశ్రమలు మూసివేయడం వల్ల కార్మికులకు ఉపాది లేకుండా పోయిందని అన్నారు. వెంటనే పరిశ్రమలు తెరిచి ఉపాది కల్పించాలని, లేని యెడల మూసివేసిన కాలానికి కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కార్మికులు వి బాలకృష్ణ, ప్రసాద్, రాజు, యస్ ధనలక్ష్మి,యల్ రాజేశ్వరి, వాసుపల్లి కుమారి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఆరోగ్యాన్ని ఇచ్చి ప్రభుత్వ లక్ష్యాన్ని అమలుచేయాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-జలుమూరు: ప్రభుత్వం ఎంతో ఉన్నతాశయంతో మారుమూల గ్రామాలైన బొంతులో 2018 నాడు తెలుగుదేశం హయాంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూర అయిందని, ఎమ్మెల్యే రమణమూర్తి అన్నారు. అతిమారుమూల గ్రామం గిరిజనులు కూడుకున్న ప్రాంతమని దీనిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని స్వయంగా కలిసి వైద్యశాల మంజూరు పై తెలియజేయగా తక్షణమే మంజూరు చేసిన ఘనత చంద్రబాబునాయుడు తెలుగుదేశం పార్టీదేనని అన్నారు. అందుకోసం వైద్య సిబ్బంది ప్రభుత్వ ఆశయం లక్ష్యం నెరవేర్చే విధంగా పనిచేయాలని సిబ్బందికి సూచించారు. ఆయనతో పాటు మండల అధ్యక్షులు చిన్నాల కూర్మినాయుడు, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ బగ్గు అర్చన, మండల అభివృద్ధి అధికారి ఏవి కృష్ణమోహన్, వైద్యాధికారులు సుస్మిత, మాధవి, వైద్య సిబ్బంది, ఉమ్మడి కూటమి నేతలు సురవరపు తిరుపతిరావు, ఇప్పిలి ఆంజనేయులు ప్రసాద్, మండల స్థాయి నేతలు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

రైతులకు విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర-టెక్కలి : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలు మేరకు టెక్కలి మండల టిడిపి పార్టీ అధ్యక్షులు బగాది శేషగిరిరావు ఆధ్వర్యంలో మండలంలోని నరసింగపల్లి సచివాలయం పరిధిలో గల రైతులకు బుధవారం విత్తనాలు మరియు ఎరువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరైన సమయానికి ఎరువులు విత్తనాలు వ్యవసాయానికి సంబంధించి ప్రతి ఒక్కటి కూడా రైతులకు అందించే విధంగా అచ్చన్న కృషి చేస్తారని అన్నారు. కొత్త విధానాలు,పరికరాలతో రైతులకు ఉపయోగకరంగా ఉండే విధంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని తెలిపారు. ప్రతి రైతన్నకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చన్న అందుబాటులో ఉంటూ అండగా ఉంటారని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమం లో మండలం ఏవో, రాష్ట్ర బీసీ యాదవ సంక్షేమం మరియు అభివృద్ధి సంస్థ డైరెక్టర్ ఇప్పిలి జగదేశ్వర రావు, నరసింగపల్లి మాజీ సర్పంచ్ పోలాకి షణ్ముఖ్ రావు, మొఖలింగాపురం సర్పంచ్ అభ్యర్థి గుజ్జురు సత్యనారాయణ, దారపు లక్ష్మి నారాయణ, రట్టి కామరాజు, దారపు రాము, పోలాకి తిరుపతి రావు, దారపు పాపారావు, మరియు నరసింగపల్లి సచివాలయం సిబ్బంది మండల అగ్రికల్చర్ అసిస్టెంట్ లు మరియు రైతులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి చిత్రలేఖనం, వ్యాసరచన విజేతలకు బహుమతుల ప్రధానం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి/కోటబొమ్మాళి : ప్రపంచ పర్యావరణ దినోత్సవం - 2025 పురస్కరించుకొని ఏపీ కాలుష్య నియంత్రణ మండలి (పర్యావరణ శాఖ) ఆధ్వర్యంలో మే31న శ్రీకాకుళంలో నిర్వహించిన పాఠశాల స్థాయి విద్యార్థుల చిత్రలేఖనం, వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చేతుల మీదుగా పాత్రుని వలస సమీపంలో ఏర్పాటు చేసిన సభలో గురువారం బహుమతులు అందజేశారు. ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలన-భవిష్యత్తు తరాల కోసం పుడమి తల్లి సంరక్షణ అనే అంశంపై ఈ పోటీలు జరిగాయి. చిత్రలేఖనం సీనియర్స్ విభాగంలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు పొందిన నందిగాం నవ్య శ్రీ (జడ్పీ ఉన్నత పాఠశాల, కోటబొమ్మాలి), జీ. ధనశ్రీ (జడ్పీ ఉన్నత పాఠశాల, పొన్నాడ), ఎం సాత్విక్ (ఏ.వీ.ఎన్.ఎం. హై స్కూల్, శ్రీకాకుళం), జూనియర్ విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన ఎన్. కరిష్మా (ఆర్ సి ఎం లోయల్ స్కూల్), టి. స్నేహిత్ సాయి (నారాయణ స్కూల్), జి. వీక్షిత్ (ఎంపీపీ స్కరీల్, రాజీవ్ కాలనీ) లకు ఒక్కొక్కరికి జ్ఞాపిక తో పాటు ప్రశంసా పత్రం, బహుమతి అందజేశారు. అలాగే వ్యాసరచన సీనియర్ విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన కే. తేజశ్రీ, జి. జోత్స్న, కే. చైతన్య కార్తీక్ లకు, జూనియర్స్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన జి. శశిధర్ కు జ్ఞాపిక, ప్రశంసా పత్రం, బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, శ్రీకాకుళం ఆర్డీవో, కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ శాఖ అధికారులు, అటవీశాఖ, ఇతర శాఖల అధికారులు కోటబొమ్మాలి జడ్పీ హైస్కూల్ క్రాఫ్ట్ టీచర్ గేదెల పాపారావు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వెన్నుపోటుకి బ్రాండ్ జగనే

- ఉనికి కోసమే ఆరోపణలు - టిడిపి నాయకులు విమర్శ

విశాలాంధ్ర-ఆమదాలవలస: వెన్నుపోటు అంటే వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి అని ఆ పదానికి బ్రాండ్ కూడా అతనే అని తెలుగు దేశం నాయకులు ప్రాజెక్ట్ అధ్యక్షులు సనపల ఢిల్లే శ్వరరావు, పట్టణ పార్టీ ప్రతినిధి బోర గోవిందరావు లు ఆరోపించారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఇతరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి చరిత్ర మొత్తం వెన్నుపోటు విధానాలేనని వైసీపీ ఉనికిని, ఆస్తులు కాపాడుకోవడానికి అధికార పక్షంపై బురద జల్లే కార్యక్రమం చేస్తుందని దుయ్యబట్టారు. నిజానికి జూన్ నాలుగో తేదీన ఏడాది క్రితం ప్రజలు ఆ పార్టీ కి సమాధి కట్టారని, నేటికీ ఏడాది పూర్తి కావడం తో ప్రథమ వర్ధంతి అని అన్నారు. కుటుంబ సభ్యులకు కూడా విడిచిపెట్టకుండా వెన్నుపోటు పొడిచిన నీవా తెలుగు దేశం పార్టీ ని విమర్శించేదని అన్నారు. రాజధాని లేని రాష్ట్రాన్ని చేసి మూడుముక్కల ఆట ఆడిన చరిత్ర నీది అని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి కుర్చీ కోసం తండ్రి శవం పక్కన సంతకాలు సేకరించడం వెన్నుపోటు కు నిలువెత్తు నిదర్శనమన్నారు. రాష్ట్రం బాగుండాలంటే అనుభవజ్ఞులైన చంద్రబాబు లాంటి నాయకుడ్ని ప్రజలు ఆశీర్వదించారని తెలిపారు. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. అబద్దాలతో ప్రజలను మోసం చేయడం జగన్‌కు వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు. ప్రస్తుతం కడప జిల్లాలో కూడా వైసిపి ఖాళీ చేసే పరిస్థితి ఏర్పడిందని ఆ ఉనికిని కాపాడుకోవడానికి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని అన్నాని తెలిపారు. స్థాయిని మించి విమర్శలు చేయటం చింతాడ రవికుమార్ మానుకోవాలని ఇసుక దందా ఎవరు చేశారు ప్రజలకు తెలుసని అన్నారు. ఇసుక దందా మీ ప్రభుత్వంలో చేసిన స్థానిక నేత ఆస్తులు కూడగట్టుకున్నాడని ఒకసారి లెక్కించుకోవాలని హితవుపలి కారు. ఎమ్మెల్యే కూన రవికుమార్ కు ఇసుకసురుడు అనటం స్థాయిని మించి విమర్శలు చేయడమేనని తెలిపారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా నడిపిస్తున్న కూటమి పాలన జనరంజకంగా ఉందని వివరించారు. క్రమంలో పివి రమణ రావు, కూన ఆంజనేయులు, మురళీధర్ యాదవ్ తదితరులు ఉన్నారు.

ఎత్తిపోతల పథకం నిర్మాణాన్ని పూర్తి చేస్తా... ఎమ్మెల్యే రమణమూర్తి

విశాలాంధ్ర-జలుమూరు: సారవకోట మండలం గొంతు ఎత్తిపోతల పథక నిర్మాణాన్ని త్వరలో పూర్తి చేస్తానని నరన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. గురువారం ఎత్తిపోతల పథకాన్ని అధికారులతో సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2018 లో ఈ ప్రాంత రైతాంగ బాధలను అర్థం చేసుకొని వారికి సాగునీరు అందించాలని ఒక లక్ష్యంతో ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు త కలిసి విషయం తెలియజేయగా తక్షణమే మంజూరు చేశారని అన్నారు. ఆ ఏడాదిలో 60 శాతం పనులు పూర్తి చేశామని ఈ లోక 2019 ఎన్నికల్లో ప్రభుత్వం ఓడిపోవడం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఐదు సంవత్సరాలు పూర్తిగా నిర్వీర్యం చేసి రైతాంగ రైతాంగం పై శ్రద్ధ చూపక మూలన చేరిందని మరి అటువంటి దౌర్భాగ్య పరిస్థితుల్లో ఆనాడు ప్రభుత్వం షాపు కోసం చుక్కనీరు ఇవ్వలేదని ఈ పథకం ఎలా ఉందని కూడా చూడలేదని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మరి కొద్ది నెలలు ఈ పథకం పనులు పూర్తి చేస్తానని రైతులు హామీ ఇచ్చారు. ఆయనతోపాటు మండల అధ్యక్షులు చిన్నాల కూర్మినాయుడు, నరసన్నపేట నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ బగ్గు అర్చన, ఎంపీడీవో టీవీఎస్ మురళీమోహన్, తాసిల్దార్ పంచాయతీ విస్తరణ అధికారి ప్రభాకర్ రావు, పలువురు అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

ఐఆర్ఎస్‌కి సాయిరాం ఎంపిక

విశాలాంధ్ర-రణస్థలం : మండలంలో వేలుపుల గ్రామానికి చెందిన శనపతి సాయిరాం ఐఆర్ఎస్ (ఇండియన్ రెవెన్యూ సర్వీస్) సెలెక్ట్ కావడం జరిగింది. సాయిరాం తల్లిదండ్రులు సూర్యనారాయణ అప్పలకొండ ఇద్దరూ వ్యవసాయదారులు. కుమారుడు సాయిరాంకి ఉద్యోగం రావడంపట్ల తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులు, యువత, ఆనందం వ్యక్తం చేస్తూ సాయిరాం కి అభినందనలు తెలుపుతున్నారు.

కేజీబివి హాస్టల్ ప్రవేశాలు

ప్రభుత్వ ఉన్నత పాఠశాల, హెచ్ఎం గోవిందరావు

విశాలాంధ్ర-కొత్తూరు : ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కొత్తూరుకు అనుబంధంగా. కొత్తగా ఏర్పాటుచేసిన కేజీబీవీ హాస్టల్‌లో ప్రవేశాల కోసం ప్రధానోపాధ్యాయులు గోవిందరావు ఓ ప్రకటన తెలిపారు. తనను లేదా హాస్టల్ వార్డెన్‌ను సంప్రదించ వలసిందిగా కోరారు. మొత్తం 100 సీట్లు అందుబాటులో ఉన్నాయి. అన్నారు. 9,10 తరగతులు చదువుతున్న వారికి మొదటి ప్రాధాన్యత, తరువాత 8,7,6 తరగతుల వారికి అవకాశం ఇవ్వనున్నట్లు ఆ ప్రకటనలో తెలిపారు.

ఎస్‌జిఎఫ్ సభ్యులు వితరణ



విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం ఆర్.బల్లిపుట్టుగ గ్రామానికి చెందిన యర్ర కమల అనే నిరుపేద మహిళ కిడ్నీ డయాలిసిస్తో బాధపడుతుంది. ఆమెకు స్పెషల్ గ్రైస్ ఫౌండేషన్ సభ్యులు గురువారం రూ. 5 వేలు మరియు రూ.2 వేలు విలువ చేసే నిత్యవసర సరుకులు డాక్టర్ అలేఖ్య తిలక్ ఆధ్వర్యంలో అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జిఎఫ్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో 7, 8, 9 తరగతులకు ప్రవేశం

విశాలాంధ్ర-రణస్థలం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదర్శ పాఠశాల రణస్థలం మండలంలో కొండములగాం లో 7,8,9 తరగతులలో ఖాళీగా వున్న సీట్ల ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులకు ప్రిన్సిపాల్ పొట్నూరు. శ్రీధర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 20వ తేదీ లోగా దరఖాస్తు అప్లై చేసుకోవాలని జూన్-24 తేదీన ప్రవేశపరీక్ష నిర్వహిస్తామని ఆఫ్ లైన్లో అప్లికేషన్లకు ఎట్టి పరిస్థితులలో పరిగణలోకి తీసుకోమని ప్రిన్సిపల్ ఓ ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. ఏపీఎంఎస్.ఏపీసీఎఫ్ఎస్-ఎస్.ఇన్‌కు సంప్రదించాలని కోరారు.

మొక్కలు నాటిన యువనేత

విశాలాంధ్ర - సోంపేట/కంచిలి : కంచిలి మండలం పెద్దశ్రీరాంపురం గ్రామంలో టీడీపీ యువనేత మాదిన ప్రదీప్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయంతో పాటు పలు చోట్ల గురువారం మొక్కలు నాటారు. పంచాయతీ అధికారులు, గ్రామస్తులందరితో కలిసి నిర్వహించిన పర్యావరణ పరిరక్షణ దినోత్సవంలో భాగంగా మొక్కలు నాటుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. అవకాశం వచ్చిన ప్రతి సందర్భంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని తద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ప్రదీప్ కోరారు. కాలుష్యం పెరిగి భూమి, నీరు, గాలి ప్రతి ఒక్కటి విష తుల్యం అవు తున్నాయని తద్వారా మానవ మనుగడ కష్టసాధ్యంగా మారుతుందని అన్నారు. పచ్చదనం పెంపొందించడమే ప్రధాన పరిష్కారమని అందరికీ గుర్తు చేశారు.

పర్యావరణ రక్షణతోనే మానవాళికి ఆరోగ్యం

విశాలాంధ్ర - ఆమదాలవలస : పర్యావరణ పరిరక్షణ తోనే మానవాళికి ఆరోగ్యవంత మైన మనుగడ ఉంటుందని ఎమ్మెల్యే పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. బూర్జ మండలం పెద్దపేట లో ఆర్ట్స్ సంస్థ పర్యారణ పరిరక్షణ దినోత్సవం మరి యు సంస్థ 33వ వార్షికోత్సవం సందర్భంగా వన మహోత్సవ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ ఎన్ని ఎక్కువ మొక్కలను నాటితే మనకి అంత ఎక్కు వ ఆరోగ్యం వస్తుందని మానవాళి మనుగడకు పర్యావరణ పచ్చదనానికి మొక్కలు నాటడం చాలా అవ సరమని తెలియజేశారు. పలు ప్రదేశాలలో మొక్కల ను నాటారు. మరియు గిరిజన ఉత్పత్తులను పరిశీ లించారు. రెడ్ క్రాస్ సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. దేవుడు ఇచ్చిన జన్మని సార్థకం చేసే వాళ్ళు చాలా అరుదని అన్నారు. అటువంటి వారిలో ఆర్ట్స్ సంస్థ సెక్రటరీ ఎన్.సన్యాసి రావు ఒకరని కొనియాడారు. సన్యాసిరావు ఆమదాల వలస మండలంలో పుట్టి చదువుకొని ఆర్ట్స్ సంస్థ నెలకొల్పారని, ఈ 33 వ వార్షికోత్సవాన్ని, ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంస్థ ద్వారా నిర్వహించిన వివిధ సేవా కార్యక్రమాలు నిజ జీవితంలో గుర్తింపు నిస్తాయన్నారు. మనిషిలో మాన వత్వమే అన్ని రకాల మంచి పనులకు మూల కార ణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మార్క్ ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ నాయుడు, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, డిసిసిబి చైర్మన్ శివ్వాల సూర్యం, ఉద్యానవన మరియు వ్యవసాయ శాఖ అధికారులు కూటమి నాయకులు, గిరిజన సోదరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్ : పర్యావరణం బాగుంటే, మానవమనుగడ బాగుంటుందని, స్థానిక కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవంను పురస్కరించుకొని ప్రిన్సిపాల్ కె.శివశంకర్ కళాశాల ప్రాంగణంలో మొక్కలను నాటినంతరం అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవలసిన బాధ్యత మనందరిపైన ఉందని, ప్రస్తుతం ఎన్నో విపత్తులు పర్యావరణం రక్షించుకోకపోవడం వలన అనేక సమస్యలను ఎదురుకుంటున్నామన్నారు. నేటి యువత పర్యావరణం పై దృష్టి పెట్టాలని, వీలైనంత వరకు ప్లాస్టిక్ వాడకాన్ని,వాహనాల వాడకాన్ని తగ్గించి పర్యావరణ రక్షణలో భాగస్వామ్యం కావాలన్నారు. ప్రతీ ఒక్కరు ఒక మొక్కను నాటి దాని పరిరక్షణ భాధ్యతను తీసుకోవాలని, దీనివలన మనం పర్యావరణాన్ని రక్షించుకోగలుగుతామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అద్యపకేతర సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

హిరమండలం : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం “వనమ హెూత్సవం” కార్యక్రమంలో భాగంగా మండలంలో ని ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమంలో గురువారం పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ముఖ్య అతిథిగా పాల్గొని అధికారులు, నాయకులతో కలసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మొక్కల సంరక్షణ పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేసి, మొక్కలు నాటడం నిర్వహించారు. అలాగే పర్యావరణ పరిరక్షణ అడవుల సంరక్షణ ద్వారా వాతావరణ సమతుల్యతకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తూలుగు మేనక, మండల ప్రత్యేక సలహాదారులు టి తిరుపతి రావు మాస్టర్, మండల టీడీపీ అధ్యక్షులు యాళ్ల నాగేశ్వర రావు, ఎంపీడీఓ ఆర్ కాళీ ప్రసాద్ రావు, ఎం ఈ ఓ కిలారి రాంబాబు, ఈఓ పి ఆర్ డి డి గోవిందరావు, ఈఓ టి హరికృష్ణ, ఎం జి ఆర్ యువ సేన అధ్యక్షులు పోతురాజు శ్రీధర్, టీడీపీ పట్టణ అధ్యక్షులు లాడే శ్రీకృష్ణ, వివిధ గ్రామాల సర్పంచ్ప్రతినిధులు, ఎన్డీఏ కూటమి నాయకులు, ఉపాధి వేతనదారులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : నడిచే దారి, పీల్చే గాలి, త్రాగే నీరు, తినే ఆహారం, పంటనిచ్చే నేల ఇలా పర్యావరణం అంతా కలుషితం అయి విషతుల్యం అవుతోంది. మానవాళి అంతా మేలుకోవాలని వక్తలు పిలుపు ఇచ్చారు. హర్షవల్లి లయన్స్ క్లబ్ శ్రీకాకుళం స్థానిక చైతన్య కళాశాల ఆవరణలో చేపట్టిన వనక్రాంతి మొక్కలు నాటే కార్యక్రమంలో వక్తలు పిలుపు ఇచ్చారు. ఇందులో ముఖ్యంగా విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, కాలనీలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని వనక్రాంతి ఉద్యమం నిర్వహించాలని కోరారు. ప్రతి నివాసిత ప్రాంతం పచ్చదనం పరిశుభ్రత కళకళ లాడాలని అతిథులు ఆకాంక్షించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శ్రీకాకుళం పట్టణం లోని అరసవల్లి జంక్షన్ లో గల చైతన్య కళాశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని కళాశాల యాజమాన్యం సౌజన్యంతో హర్షవల్లి లయన్స్ క్లబ్ శ్రీకాకుళం నిర్వహించింది. ఈ ఏడాది అంతా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని హర్ష వల్లి లయన్స్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ హారిక ప్రసాద్, లయన్ డిస్ట్రిక్ట్ విద్యా సంక్షేమ కమిటీ చైర్మన్, డాక్టర్ జామి భీమ శంకర్, మాజీ ఆంధ్రవిశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యుడు, లయన్ వావిలపల్లి జగన్నాథ నాయుడు, అధ్యక్షుడు హర్షవల్లి లయన్స్ క్లబ్ శ్రీకాకుళం, లయన్ డాక్టర్ చింతాడ కృష్ణన్ మోహన్, ఎం జె ఎఫ్, లయన్ డాక్టర్ మేడిశెట్టి సత్య స్వరూప్, లయన్ తరళి లయన్ కరణం శోభారాణి, జోన్ చైర్మన్, లయన్ మణిశర్మ, కార్యదర్శి, లయన్ తర్లాడ అప్పల నాయుడు, వైస్ చైర్మన్, లయన్ మీసాల మాధవి, లయన్స్ సుమన్, నీహార్, జ్యోతిర్మయి, లయన్ శ్రీనివాస్, లయన్ పార్వతీశ్వర రావు మరియు కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం టౌన్ : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రముఖ వైద్యులు, జనసేన నాయకులు డాక్టర్ దానేటి శ్రీధర్ అన్నారు. నగర పరిధిలో ఆయన స్వగృహం నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని ఆయన మొక్కను నాటారు. ఆయన మాట్లాడుతూ మన తరం మాత్రమే కాదు భవిష్యత్ తరాలకు కూడా ఆరోగ్యమైన పర్యావరణ అందించాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు. ప్రతి ఒక్క పౌరుడు కూడా ఒక మొక్కను నాటి దేశ పరిరక్షణలో భాగం కావాలన్నారు.

హిరమండలం : గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఎం అవలంగి గ్రామ సర్పంచ్ పాండ్రంకి పల్లవి బొమ్మిక గూడ గ్రామ రోడ్డు కి ఇరు వైపులా మొక్కలను నాటారు. ఈసందర్భంగా సర్పంచ్ పల్లవి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడాలని, చెట్లు ను నరకడం చేయవద్దని, ప్లాస్టిక్ ను పూర్తి గా నిర్మూలన చేయాలనీ కోరారు. పంచాయతీ సెక్రటరీ శేఖర్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి/కోటబొమ్మాళి : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం కృష్ణమూర్తి అన్నారు. కోటబొమ్మాళి మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో సుమారుగా 200 మొక్కలను అధికారులు, అధ్యాపకులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు కలిసి నాటారు. అనంతరం ఆర్డీవో కృష్ణమూర్తి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్నచిన్న చర్యల ద్వారా భవిష్యత్తు తరాలకు ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని అందించవచ్చని అన్నారు. మొక్కలు నాటడం ద్వారా విద్యార్థులలో పర్యావరణంపై అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమం తోడ్పడు తుందన్నారు. ప్రతి ఒక్కరూ కార్యాలయాలలో ఖాళీగా ఉన్న ప్రదేశాలలో మొక్కలు నాటాలని ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

టెక్కలి : మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం అని టిడిపి మండల అధ్యక్షులు బగాది శేషగిరిరావు అన్నారు. మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో రవికుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా ఎన్ఆర్జిఈసి సహకారంతో కార్యాలయంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని, మనతోపాటు మన పిల్లల తరాలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగ్యస్వాములై ప్రకృతిని కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో, హౌసింగ్ ఏఈ, ఏపీఎం, రెవెన్యూ సిబ్బంది, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి : ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున మొక్కలు నాటి పచ్చదనానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జేవివి జిల్లా అధ్యక్షులు కుప్పిలి కామేశ్వరరావు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేల, నీరు,గాలి ప్లాస్టిక్ వ్యర్థాలతో కలుషిత భూమి మొత్తం కలుషితం అవుతుందని, జీవజాతుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని దీనిని మానవులు గుర్తించి ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున మొక్కలు నాటి పచ్చదనానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా వాతావరణంలో వచ్చిన మార్పులకు మంచు పర్వతాలను సైతం కరుగుతున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో పుడమి తల్లిని కాపాడుకొని ప్రకృతి సమతుల్యతను పరిరక్షించు కోవలసిన బాధ్యత అందరిపైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా సబ్ కమిటీ కన్వీనర్ పాలవలస ధర్మారావు,జిల్లా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ లక్ష్మణరావు,ప్రభుత్వ పెన్షనర్ల సంఘం శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు రోణంకి రామచంద్ర రావు, డిఏ స్టాలిన్, గోపాలకృష్ణ, సిఐటియు బాధ్యులు యన్ షణ్ముఖరావు, ఈశ్వరరావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపక సిబ్బంది ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ వి. ల్యూక్ పాల్, సూపరింటెంట్ ఎస్ కరువు, జి కసవయ్య, ఆర్రాము, టీ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి : ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పినకాన అజయ్ కుమార్ అన్నారు. కోర్ట్ ఇన్చార్జ్ సీనియర్ సివిల్ జడ్జి జె. శ్రీనివాసరావు సూచనలు మేరకు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కోర్ట్ ఆవరణంలో బుధవారం మొక్కల నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న సమయంలో పర్యావరణాన్ని మనమే కాపాడుకోవాలని అన్నారు. మనం నాటిన మొక్కలు మన తరానికే కాకుండా తరువాత తరాలు వారు ఆరోగ్యంగా ఉండగలుగుతారని వివరించారు. ప్రతి ఒక్కరూ ఖాళీ ప్రదేశాలలో తప్పనిసరిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్యానెల్ న్యాయవాదులు మెట్ట గోవింద్, ఎల్. బాలకృష్ణ, న్యాయవాదులు పి. ఆనందరావు, పి. సాయిరాజ్, ఎ. వైకుంటరావు, ఎస్. దివాకర్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నందిగాం : పర్యావరణాన్ని కాదుకునే బాధ్యత మనందరిపై ఉందని తెదేపా నేత కొల్లి హరిబాబు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురష్కరించుకొని మండలం కావు తెంబూరు జడ్పీ ఉన్నత పాఠశాల, గ్రామ సచివాలయం ఆవరణలో వివిధ రకాలకు చెందిన 56 మొక్కలను గురువారం నాటారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు పోలాకి వాసుదేవ, దోమనాయుడు, కార్గి ధర్మారావు, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

జలుమూరు : ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవ సందర్భంగా గురువారం జలుమూరు మండలంలో పుణ్యక్షేత్రం శ్రీముఖలింగం జలుమూరులో మొక్కలు నాటారు. మండల అధ్యక్షులు వాన గోపి జడ్పిటిసి మెండ రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రమంతా పచ్చదనం చేపట్టాలని ఉద్దేశంతో ఈరోజు ఈ కార్యక్రమానికి చేపట్టిందని వారన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పర్యావరణ కోసం పాటు పడుతుందని మరి ప్రజలు భాగస్వామి కావాలని వారి పిలుపునిచ్చారు. ఆయనతో పాటు ఎంపీడీవో కే అప్పలనాయుడు, పంచాయతీ విస్తరణ అధికారి వి ఉమామహేశ్వరరావు, ఉమ్మడి కూటమి సభ్యులు, పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సోంపేట : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సోంపేట 6వ అదనపు జిల్లా జడ్జి కె.కిషోర్‌బాబు ఆధ్వర్యంలో గురువారం పర్యావరణ ర్యాలీని పట్టణంలో నిర్వహించారు. సీనియర్ సివిల్ జడ్జి జె.శ్రీనివాసరావు, జూనియర్ సివిల్ జడ్జి కె.శ్రీనివాసరావు, సోంపేట సీఐ మంగరాజు, పోలీస్ సిబ్బంది, బార్ అసోసియేషన్ న్యాయవాదులు కలిసి పర్యావరణంపై అవగాహన కల్పిస్తూ మెయిన్‌రోడ్డుపై ర్యాలీ నిర్వహించారు. ఆయన కోర్టు భవనాల ఆవరణలో ఒక్కొక్కరితో ఒక్కో మొక్క నాటించారు. పర్యావరణంపై ప్రతిజ్ఞ చేశారు. ప్రతిఒక్కరు ఒక్కొక్క మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డి.జగన్నాయకులు, ఏపీపీ ఎం.సర్వేశ్వరరావు, శిలగాన భాస్కరరావు, కాళి ప్రసాద్, డి.జోగారావు, మంగి చలపతి, తదితరులు పాల్గొన్నారు.

సోంపేట : ఈ భూమిపై మానవ మనుగడ సాగాలంటే పర్యావరణ పరిరక్షణలో కీలక భూమిక పోషించే మొక్కల పెంపకం ఎంతో ఆవశ్యమని బారువ గ్రామం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.మోహనరావు పేర్కొన్నారు. రాష్ట్ర బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి బీన ఢిల్లీరావు ఆధ్వర్యంలో గురువారం కళాశాల ఆవరణలో విలువైన మొక్కలను నాటారు. ఈ కార్యక్రమం పట్ల కళాశాల అధ్యాపకులు ఎంతో హర్షం వ్యక్తం చేశారు. ఢిల్లీరావు మాట్లాడుతూ మొక్కల సంరక్షణకు ట్రీ గార్డులు ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రతిరోజు నీరు పోసి చక్కగా పెంచాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సైనికుడు గేదెల దేవరాజు, గ్రామపెద్ద తుంగాన రాజు, ఈరోతు శ్రీను, అరుణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సోంపేట జూనియర్ కళాశాలలో:
సోంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పర్యావరణ దినోత్సవంపై కళాశాల యాజమాన్యం అవగాహన కార్యక్రమం నిర్వహించింది. మండల తహశీల్దార్ బి.అప్పలస్వామి, ఎంపీడీఓ ఈశ్వరమ్మ, కళాశాల ప్రిన్సిపాల్ మోహనరావు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ చిన్నాజీవర్మలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు కలిసి పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేశారు. కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఆర్‌ఐ కిరణ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ పీఓలు ప్రసాద్, రామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

కవిటి : మొక్కలు నాటి వాటిని సంరక్షించడంతోనే మానవ మనుగడ ముడిపడి ఉందని ఎంపీడీవో వి.విశ్వేశ్వరరావు అన్నారు. ఈ మేరకు గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం మరియు వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో విశ్వేశ్వరరావు, ప్రజా ప్రతినిధులు, బెలగాం ఆసుపత్రి సిబ్బంది కలసి బెలగాం పిహెచ్సి ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కే కృష్ణమూర్తి, డిప్యూటీ ఎంపీడీవో అబ్దుల్ ఖాన్, ఏపీఎం గోవింద్, పీహెచ్సి వైద్యులు రాకేష్, కవిత, ఏఎంసీ అధ్యక్షులు మని చంద్రప్రకాష్, సర్పంచ్ ప్రతినిధి మద్దిలి ఈశ్వరరావు, మాజీ జెడ్పిటిసి సభ్యుడు పొందల కృష్ణారావు, జెడ్ఆర్‌యుసిసి మెంబర్ శ్రీనివాస్ రౌలో, సంతోష్ కుమార్ పట్నాయక్, కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ బర్ల చినబాబు, కుటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కవిటిలో... కవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె. సింహాచలం నాయుడు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతో జీవవైవిధ్యాన్ని కాపాడవచ్చని అన్నారు. దానిని కాపాడితే మనుషుల మనుగడ సాధ్యమని, అందుకే ప్రజలంతా దీనిని కాపాడడానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం తన బాధ్యత గా మొక్కలు నాటడం, వాటిని పరిరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పాదేరు ప్రాంతం నుంచి తీసుకు వచ్చిన అధిక ఆక్సిజన్ ఇచ్చే వివిధ జాతుల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పి.రాజేశ్వరరావు, ఎన్.ఎస్.ఎస్. పి.ఓ.జె. పాపారావు, జి.విష్ణు మూర్తి, పి. హరి, కె. ఉగాది నాయుడు, డి.అనసూయ, బి. శ్రీను బాబు, కె. కరుణశ్రీ, డి.రమేష్, ఎల్.ఆనంద్, బి.అంజన తదితరులు పాల్గొన్నారు.

పలాస : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించి పర్యావరణాన్ని పరిరక్షిద్దామని మండలం రెంటికోట సర్పంచ్ శానసపు తిరుమలరావు అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా గ్రీన్ ఆర్మీ ఆధ్వర్యంలో.. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా రెంటికోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు రోడ్లకు ఇరువైపులా.. మామిడి, సపోటా, పనస, చెర్రీ, జామ ,కాము ,మారేడుతో పాటు వివిధ రకాల పండ్ల పూల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ తిరుమలరావు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ హౌసిక మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు వనమహోత్సవం భాగంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల.గోపాల్ మాట్లాడుతూ రోజు రోజుకు పెరిగిపోతున్న ఉష్ణోగ్రతలు, కాలుష్యాన్ని అరికట్టడానికి కోసం పర్యావరణ సమతుల్యం చేయడానికి మొక్కలు నాటడం ఎంతో అవసరం అన్నారు. వర్షాలు పడే సమయంలో మరిన్ని మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సద్గుణ రావు, మాజీ ఎంపీటీసీ హెరియా మోహన్ రావు, నీటి సంఘం అధ్యక్షుడు బుగతా రమణ, స్థానిక నాయకులు కార్య మంత్ర, గ్రీన్ ఆర్మీ సెక్రెటరీ బిటి రావు,ఆదమ్మ, సత్యవతి, రుకేశ్వరరావు, సుదర్శన్, ఈశ్వరమ్మ, మేరీ ,భరద్వాజ్, యోగేశ్వరి, ఎన్ఆర్ఈజీఎస్ క్షేత్ర సహాయకుడు పూర్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంతబొమ్మాళి : పర్యావరణం కాపాడే బాధ్యత అందరిదీ అని టెక్కలి రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం.కృష్ణమూర్తి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కోటబొమ్మాళి ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద మొక్కలు నాటారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడంతో పాటు వాటిని పెంచి పోషించే బాధ్యత తీసుకోవలసిన అవసరం ఉందన్నారు. ఆర్డీఓ తో పాటు కోటబొమ్మాళి మండలం ఎంపీడీవో ఫణీంద్ర కుమార్, కోటబొమ్మాళి మండలం టిడిపి పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, సీనియర్ అసిస్టెంట్ రామారావు ఎంపీడీవో కార్యాలయం అధికారులు ఉన్నారు.

కోటబొమ్మాళి కోర్టు ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం.

కోటబొమ్మాళి మున్సిపల్ కోర్ట్ ఆవరణలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కీనాన శ్రీనివాసులు సీనియర్ న్యాయవాది అర్జునరావు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం. రోషిని ఆదేశాల మేరకు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించి నట్లు శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

పోలాకి : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని ఎంపీడీవో రవికుమార్ అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండల అధికారులు ప్రజా ప్రతినిధులు ఎంపీడీవో కార్యాలయం డంపింగ్ యార్డ్ వెలుగు కార్యాలయం ప్రాంగణంలో పలు రకాలు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చదనాన్ని పెంపొందించడమే ముఖ్య ఉద్దేశమని ప్రతీ ఒక్కరూ ఒక మొక్క నాటినందున భావితరాలకు మేలు జరుగుతుందని ఆరోగ్యకరమైన వాతావరణ లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు మిరియపల్లి వెంకటప్పలనాయుడు, మాజీ ఏఎంసీ చైర్మన్ బైరి భాస్కర్రావు, స్థానిక సర్పంచ్ మజ్జి రమణమ్మ, ఈఓపిఆర్డి పద్మావతి, ఏపీఎం రాజారావు, ఏవో రమణారావు నాయుడు, మత్స్యశాఖ డిల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

దక్షిణ భారతదేశంలో నూతన టీవీసీతో ఆశీర్వాద్ ఆటా ప్రచారం

విశాలాంధ్ర - శ్రీకాకుళం : భారతదేశపు ప్రముఖ గోధుమ పిండి బ్రాండ్ గా పేరుగాంచిన ఆశీర్వాద్ ఆటా దక్షిణ భారతదేశంలో తమిళనాడు, కర్ణాటక, కేరళ ఆంధ్రప్రదేశ్ లలో ‘క్వాలిటీ సర్టిఫికెట్’ ప్రారంభంతో ‘నాణ్యత హామీ ‘ని పునర్నిర్వచిస్తోందని ఐటీసీ ఫుడ్స్ స్టేపుల్స్ %ఐ% అడ్జసెన్సీస్ అధికారి అనుజ్ కుమార్ రుస్తగి చెప్పారు. ‘నాణ్యత హామీ? పేరుతో గురువారం నూతన టీవీసీను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశీర్వాద్ తమ దీర్ఘకాల సంబంధంతో ప్రసిద్ధి చెందిన నటీమణి స్నేహాను తమ బ్రాండ్ అంబాసిడర్ గా పునః పరిచయం చేసిందన్నారు. దక్షిణ భారతదేశం అంతటా చాలా కుటుంబాల్లో సర్వ సాధారణంగా ఉపయోగించే పదార్థం ఆటా కాబట్టి, తమ కుటుంబం కోసం ఉత్తమమైన ఉత్పత్తిని ప్రజలు ఎంపిక చేయడాన్ని నిర్ధారించడానికి సేకరణ నుండి ప్యాకేజింగ్ వరకు వివిధ నాణ్యతా ప్రమాణాలను నెరవేర్చే సరైన ఉత్పత్తిని ఎంచుకోవడం తప్పనిసరి అన్నారు. ఆశీర్వాద్ ఎల్లప్పుడూ తమ వినియోగదారులకు రాజీలేని నాణ్యతను అందిస్తుందని, కానీ వినియోగదారులకు చాలా ఎంపికలు ఉన్న కారణంగా, ప్రతి ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీ ఆటా ప్యాక్ ఇప్పుడు క్వాలిటీ సర్టిఫికెట్ తో అందజేస్తున్నామన్నారు. ఇది తన నాణ్యతా ప్రమాణాల గురించి రాతపూర్వకమైన హామీని, నాణ్యతను నిర్ధారించడానికి రోజూ నిర్వహించే పరీక్షల వివరాలను అందిస్తుందని చెప్పారు. ఆశీర్వాద్ తో, శ్రేష్టతకు హామీ చేకూరడమే కాకుండా భరోసా కూడా ఇవ్వబడుతుందని, గింజ నుండి ఆటా వరకు శ్రేష్టత యొక్క ప్రయాణాన్ని ప్రధానాంశంగా చూపించే పలు అంశాలను సర్టిఫికెట్ తెలియచేస్తుందన్నారు. గోధుమపిండి స్వచ్ఛత 100 శాతం గోధుమపిండి 0 శాతం మైదా కలిగి ఉండి, పోషకాహార విలువలు, ఫైబర్ మరియు ప్రోటీన్ తో ఆశీర్వాద్ వారి ‘క్వాలిటీ సర్టిఫికెట్’ తెలియచేస్తుందని, ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీఆటా యొక్క ప్రతి ప్యాక్ ఉత్తమమైన పద్ధతులు రూపొందించబడుతుందని చెప్పారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : ఎమ్మెల్యే రమణమూర్తి

విశాలాంధ్ర - జలుమూరు : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని నరసన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు బగ్గురమణ మూర్తి అన్నారు. ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా సారవకోట మండలం బొంతు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మొక్కలు నరకడమే తప్ప పెంచడం లేదని కనుక ఇబ్బందులు ఏర్పడ్డాయని నేడు వాతావరణం వేడిగా ఉండడానికి కారణం పర్యావరణ లోపమే కారణమని అన్నారు. విద్యార్థి దశ నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ బధ్యతగా మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. మండల అధ్యక్షులు చిన్నాల కూర్మినాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమం ప్రజల కోసమని ప్రజలు భాగస్వాములు అయితే కార్యక్రమం విజయవంతం అవుతుందని కూర్మినాయుడు అన్నారు. సోషల్ మీడియా కన్వీనర్ బగ్గు అర్చన పాల్గొని మొక్కలను నాటారు. వారితోపాటు ఉమ్మడి కూటమి పార్టీ నేతలు సురవరపు తిరుపతిరావు, మూకళ్ళ చిన్నారావు, ఇప్పిలి ఆంజనేయ ప్రసాద్, ఎంపీడీవో వివిఎస్ కుమార్, ఈవోపిఆర్‌డి ప్రభాకర్‌రావు, పలు అధికారులు అధికారులు పాల్గొన్నారు.

వాతావరణ సమతుల్యానికి మొక్కలు పెంచాలి

విశాలాంధ్ర - పలాస : వాతావరణం సమతుల్యానికి మొక్కలు పెంచడం తప్పనిసరి అని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి భవిష్యత్ తరాలకు సంపదగా ఇవ్వాలని పలాస కోర్టు సివిల్ జడ్జ్ యు.మాధురి అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పలాస కోర్టు ప్రాంగణంలో జూనియర్ సివిల్ జడ్జి యు. మాధురి మరియు న్యాయవాదులు, సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాధురి మాట్లాడుతూ ఆక్సిజన్ సరఫరా మరియు ఉత్పత్తికి మొక్కలు, చెట్లు పెంపకం తప్పనిసరి అనీ, వాతావరణ కాలుష్యం నివారించడానికి కూడా వృక్షాలు అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాద సంఘం అధ్యక్షుడు మొహమ్మద్ ఫైయాజ్, ఉపాధ్యక్షులు బీకేఆర్ పట్నాయక్, సీనియర్ న్యాయవాదులు కె.దేవరాజు, వి. రవి, కాళిదాసు, జి. ప్రభాకర రావు, మురళీమోహన రావు, హెచ్.సుధారాణి, బి.రవికుమార్ పారా లీగల్ వాలంటీర్లు సునీల్ కుమార్ మరియు తిరుపతి రావు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మహిళా సమాఖ్య వార్షికోత్సవం

విశాలాంధ్ర-సోంపేట : ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య 70వ వార్షికోత్సవాన్ని గురువారం ఈ మండలం ఉప్పలాం పంచాయతీ ఎకువూరు గ్రామంలో ఏపీ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి పుక్కళ్ల అరేలమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలో మహిళలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా అరేలమ్మ మాట్లాడుతూ ఈ రోజు మహిళలు అనుభవిస్తున్న స్వేచ్ఛకు ఎంతో మంది వీర మహిళల త్యాగాలే కారణమని అన్నారు. వారి త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అటువంటి వారి స్ఫూర్తితో భావి తరాలకు బంగారు బాటలు వేయాలని కోరారు. కార్యక్రమంలో జి.తులసి, వి.రాజేశ్వరి, ఎర్రమ్మ, మడికమ్మ, లోలాక్షి, తదితరులు పాల్గొన్నారు.

పలాసలో మద్యంపై అల్లుడు ట్యాక్స్..!

రోజుకు అదనంగా రూ. 3 లక్షలు, నెలకు కోటి రూపాయలు

ఐదేళ్లలో మద్యంపై రూ.60 కోట్లు అనధికార వసూళ్లు

మాజీ మంత్రి డాక్టర్ సిధిరి అప్పలరాజు

విశాలాంధ్ర-పలాస: పలాస నియోజకవర్గంలో మద్యంపై పెద్ద ఎత్తున అదనంగా ట్యాక్స్ వసూళ్ళు చేయడం జరుగుతుందని క్వార్టర్ బాటిల్ పై 10 రూపాయలు వేయడం వల్ల రోజుకు మూడు లక్షల రూపాయలు, నెలకు కోటి రూపాయలు, ఐదేళ్లలో మద్యంపై 60 కోట్ల రూపాయల అక్రమదందా అల్లుడు ట్యాక్స్ రూపంలో మందుబాబుల నుంచి వసూలు చేయడం జరుగుతుందని మాజీ మంత్రి డాక్టర్ సిధిరి అప్పలరాజు అన్నారు. గురువారం ప్రగతిభవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పలాస నియోజకవర్గంలో 22 మద్యం దుకాణాలు, రెండు బార్లు ఉన్నాయని వీటి ద్వారా ప్రతీరోజు 30 వేల బాటిల్స్ విక్రయాలు జరుగుతున్నాయని, ఐదేళ్లలో మద్యంపై 60 కోట్ల రూపాయల అక్రమ వసూళ్లు జరుగుతున్నాయని ఆరోపించారు. 175 నియోజకవర్గాలలో మద్యంపై అక్రమవసూళ్లు 10,500 కోట్ల రూపాయలు మద్యం అక్రమదందా సాగుతుందన్నారు. ఇక బెల్ట్ దుకాణాలలో 50 రూపాయలు అదనంగా విక్రయాలు జరుగుతున్నాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చన్నారు. పలాసలో జరుగుతున్న మద్యం దందాను తాము ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గతంలో చెప్పినట్లు అల్లుడు ట్యాక్స్ గానే భావిస్తున్నామన్నారు. ఒక స్వతంత్ర సరమయోధుడు కుటుంబానికి చెందిన వ్యక్తులు సారాపై అక్రమ వసూళ్లకు పాల్పడడం చాలా నీచంగా ఉందన్నారు. ఏమైనా ప్రశ్నిస్తే రుజువులు ఉంటే నిరూపించడని అంటున్నారని ఫోన్ పే ద్వారా అధనంగా వసూళ్లు, సోషల్ మీడియాలో బాధితులు ఆవేదన కనిపిస్తుంటే ఇంకా రుజువులు కావాలా అని ప్రశ్నించారు. ఒక జనసేన నాయకుడు నేనే బాధితుడేనని, దీనిపై ప్రతిపక్షం ప్రశ్నించాలని కోరారని, మద్యంపై అధనపు వసూళ్లు వాస్తవం కాదా అని ప్రశ్నించారు. అధనపు వసూళ్లపై ప్రశ్నించే వారిపై పోలీసులు స్టేషన్ కు తీసుకెవెళ్లి బెదిరించడం , అధనపు వసూళ్లకు పోలీసులు వంత పాడడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యే ప్రమేయం లేకుండానే మద్యంపై అధనపు వసూళ్లకు అన్ని శాఖాధికారులు సహకరిస్తున్నారా అని ప్రశ్నించారు. మద్యంపై అక్రమ వసూళ్లలో ఎమ్మెల్యేకు సంభందం లేకపోతే తక్షణమే మద్యంపై అధనపు వసూళ్లు నిలుపుదల చేయాలని, తమకు ప్రమేయం ఉంటే ప్రమేయం ఉందని పత్రికాముఖం తెలియజేయాలని అలా కాకుండా చిల్లర నాయకులతో లేనిపోనివి మాట్లాడిస్తే అక్రమదందా సక్రమం అయిపోదన్నారు. తాము నిలదీస్తే కేసులు పెడతారు, లేకపోతే జైల్లో వేస్తారు, ఉరి తీసేయరు కదా, తమ ప్రాణం ఉన్నంత వరకు ప్రశ్నిస్తునే ఉంటానన్నారు. అంతే కాకుండా ట్రాక్టర్ లోడుకు వంద రూపాయలు, ట్రిపర్కు ఐదు వందల రూపాయలు అక్రమ వసూళ్లు కూడా జరుగుతున్నాయన్నారు. గౌరవ కుటుంభం నుంచి వచ్చి ఇలాంటి చెత్త కలక్షన్లు వారి స్థాయికి సరికాదని వెంటనే మద్యం దందాను అరికట్టాలన్నారు. ఈ దందా ఒక్క పలాసలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుందని, దీనిని ప్రజలదారి మళ్లించడానికి నేడు గత ప్రభుత్వం లిక్కర్ స్కామ్ అంటూ లేనిపోని గోల చేస్తున్నారని, గత ప్రభుత్వంలో ప్రభుత్వమే నేరుగా మద్యం విక్రయిస్తే స్కామ్ ఎక్కడ జరిగిందని, ప్రజలదారి మళ్లించడానికే చంద్రబాబు ఈ లిక్కర్ స్కామ్ను నేడు బయటకు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అన్నింటిని ప్రజలు గ్రహిస్తున్నారని ఏడాదిలోనే ప్రజావ్యతిరేకత ఏర్పడిందని అనడానికి రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం జరిగిన వెన్నుపోటు ధినంకు ప్రజల నుంచి ఎంతో స్పందన రావడానికి నిదర్శనం అని అన్నారు. వెన్నుపోటు ధినంకు అన్ని చోట్ల విజయవంతం కావడానికి జగన్ పై ప్రజలకు ఉన్న విశ్వాసం, ప్రభుత్వంపై ఏర్పడిన వ్యతిరేకతే కారణమన్నారు. ఏడాదిలో 1.50 కోట్లు అప్పు చేశారని ఆ డబ్బులు ఏమి అవుతున్నాయో అర్ధం కావడం లేదని, ఉపాది హామి కేంద్ర నిధులుతో రోడ్లు వేసి అభివద్ధి అని గొప్పలు చెప్పుకుంటున్నారని అరోపించారు. సూపర్సిక్స్ అనే కాకుండా ఒక్క చంద్రన్న ధగా అనే పథకం పెట్టుకుంటే బావుండేదని హితవు పలికారు.

ఆలయ ప్రతిష్ఠలో ఎమ్మెల్సీ నర్తు

విశాలాంధ్ర-సోంపేట : బారువలో జరుగుతున్న శ్రీకోటిలింగేశ్వరస్వామి ఆలయ పున:ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా గురువారం ఎమ్మెల్సీ నర్తు రామారావు ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక సర్పంచ్ వై.రజనీకుమారి, వైకాపా నేత ఇప్పిలి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలంలోని పుటియదల బీల ప్రాంతంలో వెలసిన ఎల్లమ్మ తల్లికి గురువారం కవిటి గ్రామస్తులు, ఉషోదయ యువజన సంఘం సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి పసుపు నీళ్లతో శుద్ధి చేసి అనంతరం పూలు, వేపకొమ్మలతో అంకరించి నైవేధ్యాలు సమర్పించారు. ప్రతి యేట సక్రమంగా వర్షాలు కురిసి, రైతులకు పంటలు చేతికి అందాలని కోరుకుంటూ మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జిల్లాలో 'నికర లాస్‌లో-240' స్కూల్ అసిస్టెంట్లు

- స్టేషన్ పాయింట్లు లో చేతివాటం

- తీవ్రంగా నష్టపోతున్న తెలుగు గణితం ఇంగ్లీష్ సాంఘిక శాస్త్రం

విశాలాంధ్ర-ఆమదాలవలస: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పాఠశాల పునర్నిర్మాణ పునర్విభజన కార్యక్రమంలో భాగంగా జిల్లాలో జరుగుతున్న ఉపాధ్యాయ పోస్టులు పునర్నిర్మాణ కార్య క్రమంలో పాఠశాల సహాయక పోస్టులు నికరంగా 240 పైచిలుకు జిల్లా విద్యాశాఖ నష్టపోతుంది. పాఠశాల పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా ఒకవైపు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేస్తూ ప్రాథమికోన్నత పాఠశాలలను పూర్తిగా నిర్వీ ర్యం చేస్తూ తీసుకున్న నిర్ణయం మరియు తెలుగు మాధ్యమాన్ని రద్దు చేయడం వంటి తిరోగామి చర్య లవలన వలన జిల్లాలో 90 మంది పాఠశాల సహాయ కులు తెలుగు సబ్జెక్టులో మిగులు పోస్టులుగా ఉన్నా రు. తర్వాత గణితంలో 64 పోస్టులు, ఇంగ్లీషులో 28 పోస్టులు, సాంఘిక శాస్త్రంలో 23 పోస్టులు కాగా మిగిలిన అన్ని సబ్జెక్టులతో కలుపుకొని 240 స్కూల్ అసిస్టెంట్లు ఈ జిల్లా విద్యాశాఖ శాశ్వతంగా నష్ట పోతుందన్నది నగ్నసత్యం. ఈ నష్టం ఇక ఎన్నటికీ భర్తీ చేయలేనిదని, దీని ప్రభావం ప్రస్తుతం పనిచేస్తున్న ఆయా సబ్జెక్టు ఉపాధ్యాయులపైనే కాకుండా ఉపా ధ్యాయ వృత్తిని ఆశిస్తున్న ఛాత్రోపాధ్యాయుల పైన తీవ్ర ప్రభావం చూపించబోతుంది. ఈ ప్రక్రియలో ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా బదిలీ పొందుతున్న ఉపాధ్యాయుడు స్కూల్ అసి స్టెంట్ గా తన హోదాను, సీనియారిటీని నష్టపో కపోయినప్పటికీ ఇందులో అర్థం చేసుకోవలసిన కీలకమైన లోగుట్టు ఏమిటంటే వారి సంబంధిత సబ్జెక్టులో ఆ పోస్టు పూర్తిగా మిగులు పోస్ట్ అయినం దువలన ఆ సబ్జెక్టులో వారిని కేటాయించలేక ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయ పోస్టుగా... పోస్టు శాశ్వత బదలాయింపు చేయడం జరిగింది. అంటే నికరంగా జిల్లాలో 240 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా య పోస్టులుగా బదులయిస్తూ సంబంధిత స్కూల్ అసిస్టెంట్ క్యాడర్లో నికర నష్టాన్ని ఖాయపరచడం జరిగింది. గత ప్రభుత్వం ఆకులు తుంచేస్తే ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం కూకటి వేళ్ళతో పెకిలించేస్తుంది.

స్టేషన్ పాయింట్లు లో చేతివాటం... ఉపాధ్యాయ బదిలీలలో స్టేషన్ పాయింట్ల ఆధారంగా సీనియారిటీ ఉంటుంది. ఆ ప్రాప్తికే ఖాళీ స్థానాల్లో మొదటి ప్రాధాన్యత వారికి ఉంటుంది. నిజానికి 16శాతం హెచ్ఆర్ఏ తీసుకున్న వారికి ఒక పాయింట్ ఏ ఉంటుంది. కార్పొరేషన్ ఉడా ప్రాంతాలకు 16శాతం హెచ్ఆర్ఏ

ఉంటుంది. 12.5శాతం హెచ్ ఆర్ ఏ వన్ వారికి రెండు పాయింట్లు 10శాతం హెచ్ఆర్ఏ ఉన్నవారికి మూడు పాయింట్లు ప్రతి ఏట సీనియారిటీని కల్పిస్తాయి. ఉదాహరణకు వంజంగి పాఠశాలలో పనిచేస్తున్న బూర్జ ఎంఈఓ తీయమని కి మేలు జరిగే విధంగా అధికారులు చేతివాటాన్ని ప్రదర్శించారని విమర్శలు వచ్చాయి. వంజంగి ప్రాంతం శ్రీకాకుళం సుడా పరిధిలోది కావడంతో ఆ ప్రాంతంలో పని చేసే ఉపాధ్యాయులకు 16శాతం హెచ్ఆర్ఏ వస్తుంది. స్టేషన్ పాయింట్లలో ఆ ఉపాధ్యాయురాలకు 17 పాయింట్లు వస్తే వాటిని 23 పాయింట్లుగా చూపించి కౌన్సిలింగ్లో పాల్గొన్నారు. దీన్ని కూడా కొన్ని సంఘాలు అడ్డు కోలేకపోయాయి. ఈ విధానాలు ఇలాగే కొనసాగితే సమీప భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాల విద్యారంగం కను మరుగవక తప్పదని ఉపాధ్యాయ వర్గాలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

ఘనంగా ప్రారంభమైన శ్రీరామ ప్రతిష్ట మహోత్సవం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : మండలంలోని కాపుగోదయవలసలో శ్రీ అయోధ్య రామ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. గురువారం నుంచి మూడు రోజులు పాటు అయోధ్య రామ మందిరం ప్రతిష్ఠ కార్యక్రమం జరగనుంది. మొదటి రోజు స్వామి వారి మూర్తులను మంగళ వాయిద్యాలు, కోలాటం నృత్యాలు మూ[్రాటు లతో ఘనంగా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో స్వామి దీక్ష రామ భక్తులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేదాపండితులు విగ్నేశ్వర పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించి పుణ్యవచములు, రుత్విక్ వరుణ పరిషత్ ప్రాయశ్చిత్తం, దీక్ష దారుణ, జలాధివాసం అది వాసాంగ హెూమములు నిర్వహించారు. స్వామి వారి తిరువీధి కార్యక్రమం లో అంగ మౌనిక,అంజలి గ్రూప్ సభ్యులు చేసిన కోలాటం నృత్యాలు బాగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సాయంత్రం పలు సాంకృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

నేడు శ్రీ పెంట పోలమ్మ గ్రామ దేవత ఉత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-పలాస: కాశీబుగ్గ ప్రజల ఇలవేల్పు శ్రీ పెంట పోలమ్మ గ్రామ దేవత మహోత్సవాలు ఈ నెల 6 శుక్రవారం నుండి ప్రారంభమై పదవ తేదీ మంగళవారం వరకు జరుగుతాయని నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు. జాతరకు అమ్మ వారికి ప్రత్యేక పూజలు.. పలు వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ప్రతీ ఒక్క కుటుంబ సమేతంగా దర్శనం చేసుకుని అమ్మవారి దీవెనలు పొందాలని కోరారు. ఇప్పటికే లక్షలాది రూపాయలు ఖర్చు చేసి పెంట పోలమ్మ గుడి వీధి, కోవెల వీధి, డెంకి వీధి, పల్లి వీధి, సెగిడి వీధి, చిన్న బ్రాహ్మణ వీధి, పెద్ద బ్రాహ్మణ వీధి, సంతోషిమాత గుడి వీధి తదితర ప్రాంతాలలో విద్యుత్ దీప కాంతులు ఆయా వీధులకు చెందిన కమిటీ సభ్యులు ఏర్పాటు చేసుకున్నారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

జూన్ 4 రాక్షస పాలన విముక్తి దినంగా జరుపుకోవాలి : శివ్వాల

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, డీసీసీబీ జిల్లా చైర్మన్ శివాల సూర్యనారాయణ

విశాలాంధ్ర-సరుబుజ్జిలి: గురువారం మధ్యాహ్నం కూటమి నాయకులు సరుబుజ్జిలి మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ నిర్వహించిన వెన్నుపోటు దినం అనే కార్యక్రమాన్ని చూస్తుంటే హాస్యాస్పదం గా ఉందని మండల టీడీపీ అధ్యక్షులు అంబళ్ల రాంబాబు పేర్కొన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, డీసీసీబీ జిల్లా చైర్మన్ శివాల సూర్యనారాయణ మాట్లాడుతూ ఏదైనా కార్యక్రమం చెయ్యాలంటే మొదట ప్రజలలోకి వెళ్లాలని, ప్రజల స్పందన తెలుసుకొని తర్వాత కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. మేము ఇప్పటికే ప్రకటించినట్టు సూపర్ సిక్స్ లోని కొన్ని హామీలు నెరవేర్చడం జరిగిందని అందులో భాగంగా పెన్షన్ 3000 నుంచి 4000 రూపాయలకి పెంచడం జరిగిందని, గ్యాస్ సిలిండర్లు కూడా పంపిణీ చేయడం జరిగిందనే విషయాన్ని గుర్తు చేసుకోవాలని అన్నారు. మా నాయకులు చంద్రబాబు నాయుడు జూన్ నెలలో తల్లికి వందనం, అన్నదాత, పి ఫోర్ పథకాలను ప్రజలకు చేర్చడానికి రంగం సిద్ధం చేసినట్లు తెలియపరిచారు. ఆగస్టు 15 నుంచి మహిళకు ఉచిత బస్ సౌకర్యాలు కూడా కల్పించినున్నట్లు తెలియజేశారు. అభివృద్ధి సంక్షేమం అనే పదాలు మీరు వాడకూడదని, కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం రాజధాని నగరంలో 230 అడుగుల రింగ్ రోడ్ ను ఏర్పాటుకు సంకల్పించారని, అలాగే మన జిల్లాకు వచ్చేసరికి అలికాం-బత్తిలి, చిలకపాలెం - రాజాం, కళింగపట్నం - పార్వతీపురం రహదారులను విస్తృతపరుస్తున్నట్లు తెలియపరిచారు. మీ ప్రభుత్వంలో భోగాపురం ఎయిర్ పోర్ట్ వద్ద తనకా పెట్టిన 5000 ఎకరాలను భూమిని విడుదల చేయడం జరిగిందని తెలియపరిచారు. ప్రభుత్వా ఆస్తులు తనకా పెట్టడం, అమ్మకం చేయడం, అప్పులు చేయడం తప్ప అభివృద్ధి అనేది జరిగిందా అన్నారు. ఆదాయాన్ని పెంపొందించడం కూటమి ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా టిడిపి అధ్యక్షులు నందివాడ గోవిందరావు మాట్లాడుతూ అభివృద్ధి అనే పదానికి అర్థం నీకు తెలుసా చింతాడ అని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడడానికి నీకు ఏం అర్హత ఉందని మాట్లాడుతున్నావ్. గత ఐదేళ్లు అబద్ధాలు చెప్పి ప్రజలకు వెన్నుపోటు పొడిచింది మీరు అన్న విషయాన్ని మీరు తెలుసుకోవాలని అన్నారు. చింతాడ రవి నువ్వా కూన రవికుమార్ ను ప్రశ్నిస్తున్నావా...? ఐదు సంవత్సరాలు విద్య వైద్య మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఏ రంగంలోనైనా మీరు సాధించిన ప్రగతి ఉందా...? ఇసుక దందాలు, మద్యం దందాలు చేసింది మీరు కాదా...? సంవత్సరం గడిచిందిలే ప్రజలు మరిచిపోతారని అనుకుంటున్నారా..!. వెన్నుపోటు అన్న పదం మీ నాయకుడికే చెల్లుతుంది.. బాబాయిని గొడ్డలితో నరికి చంపించినది మీ నాయకుడు కాదా...? తల్లిని చెల్లిని రోడ్లపాలు చేసిన మీ నాయకుడికే కదా వెన్నుపోటు దినం వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మీసాల రామారావు, వెంకటరమణ, సింహాచలం, చిన్నాల అప్పారావు, మనమ్మ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

విశాలాంధ్ర-పలాస : మండలం బొడ్డపాడు గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం బొడ్డపాడు కూటమి పెద్దలు, సర్పంచ్, గ్రామ పెద్దలు, యువజన సంఘ ప్రతినిధులు ఫీల్డ్ అసిస్టెంట్లుచ మేడ్పో కలసి మెక్కలు నాటి, వాటిన సంరక్షించే భాధ్యతను అందరూ తీసుకోవాలని తీర్మాణం చేశారు.

వజ్రపుకొత్తూరు: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అక్కుపల్లి ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జుత్తు చిన్ని అన్నారు. వజ్రపుకొత్తూరు మండలం అక్కుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద గురువారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వైద్య అధికారి డాక్టర్ చిన్ని మాట్లాడుతూ మొక్కలు నాటి వాటి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆల్ పెన్షనర్ రిటైర్డ్ పెర్సన్స్ సమావేశం

విశాలాంధ్ర-పెదగంట్యాడ : పెదగంట్యాడ సిడబ్ల్యూసిలో ఆల్ పెన్షనర్ రిటైర్డ్ పర్సనల్ సమావేశం కనితి అప్పలరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులు ఆపరాసంగం విశాఖ జిల్లా అధ్యక్షులు కిల్లి దీనబంద్ మాట్లాడుతూ పెన్షనర్లు మనదేశంలో 78 లక్షలు పెన్షన్ ఉన్నారని గత పది సంవత్సరాల నుండి పోరాటం చేస్తూ ఉన్న బేఖాతారు చేస్తున్నారు అని అన్నారు. మినిమం 9000 ఇచ్చేలా మరియు దీనికి అనుగుణంగా డీఏ ఇవ్వాలని, భార్యాభర్తలకు మెడికల్ సౌకర్యం కల్పించాలని రైస్ కార్డు ఇవ్వాలని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్నా, పెన్షనర్లకు న్యాయం జరగలేదని ప్రభుత్వం దుర్మార్గంగా వ్యాహరిస్తున్నాదని అన్నారు. అయ్యర్ పెన్షన్ పేరుతో కాలయాపన చేస్తు, అయ్యర్ పర్సన్ డబ్బులు కట్టిన వాళ్ళందరికి న్యాయం జరిగేలాగా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పిట్ట గురునాథ్ నమ్మి అప్పలనాయుడు, బెల్లం నాగేశ్వరావు, కాకినాడ పెంటారావు, నడుపూరు వెంకట్రావు, శేసెట్టి అప్పారావు, టీ నర్సింగరావు, నక్కప్పారావు తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయ పున:ప్రారంభోత్సవం, శిఖర ప్రతిష్ఠ

విశాలాంధ్ర-పద్మనాభం : పద్మనాభం మండలంలో పద్మనాభం జంక్షన్ వద్ద కొలువై ఉన్నటువంటి శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవాలయం పునర్నిర్మాణ కార్యక్రమం పూర్తయి గురువారం కన్నులు పండుగగా ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వేద పండితులు విశేష పూజలు, హెూమాలు నిర్వహించారు. శిఖర ప్రతిష్ఠ కలశను వేద పండితుల వేదమంత్రాలుతో, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో జై హనుమాన్ అంటూ నినాదాలతో ఊరంతా ఊరేగింపు చేస్తూ స్వామివారి ఆలయం పై శిఖర ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ప్రజానీకమే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులందరూ కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ ఎత్తున మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వామివారి మహా అన్నదానక కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని స్వామివారి ప్రసాదాలను స్వీకరించినారు. ఈ ఆలయ పునర్నిర్మాణము, పునః ప్రతిష్ఠ కార్యక్రమం ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు,నాయకులు,ప్రజాప్రతినిధులు,దాతల సహాయ సహకారాలతో నిర్వహించడం జరిగినది.

సముద్ర ఆహార రంగం అభివృద్ధికి నైపుణ్యం అవసరం

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్ : సముద్ర ఆహార రంగం అభివృద్ధికి నైపుణ్యం అవసరమని ఎంపిఇడిఎ కార్యదర్శి అనిల్ కుమార్ పి. అన్నారు. విశాఖపట్నంలోని షిఫ్ నెట్‌లో సముద్ర ఆహార ప్రాసెసింగ్ నిపుణుల కోసం ఎం. పి. ఈ. డి. ఎ మొట్టమొదటిసారిగా అంతర్-రాష్ట్ర నైపుణ్య ఒలింపియాడ్ ఆన్ సీఫుడ్ వాల్యూ అడిషన్ ప్రిలిమినరీ రౌండ్ (జోన్-2 ఈస్ట్ కోస్ట్)ను నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని ఎంపిఇడిఎ కార్యదర్శి అనిల్‌కుమార్ పి. దీపం వెలిగించి ప్రారంభించారు. భారతదేశ సముద్ర ఆహార రంగాన్ని అభివృద్ధి చేయడంలో నైపుణ్యాభివృద్ధి విలువ జోడింపు కీలక పాత్ర వహిస్తుందని ఆయన తెలిపారు. ఇది భారత ప్రభుత్వ విక్షిత్ భారత్ 2047 దార్శనికతకు అనుగుణంగా ఉందన్నారు. సముద్ర ఆహార ప్రాసెసింగ్‌లో నైపుణ్యాలను పెంపొందించడం, శిక్షణ పొందిన నిపుణుల సమూహాన్ని నిర్మించడం మరియు సముద్ర ఆహార ఉత్పత్తులలో నాణ్యత మరియు విలువ జోడింపు గురించి అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క లక్ష్యం అని చెప్పారు. విశాఖపట్నంలోని షిఫ్ సముద్ర ఆహార ప్రాసెసింగ్ నిపుణుల కోసం ఎం. పి. ఈ. డి. ఎ మొట్టమొదటిసారిగా అంతర్-రాష్ట్ర నైపుణ్య ఒలింపియాడ్ ఆన్ సీఫుడ్ వాల్యూ అడిషన్ ప్రిలిమినరీ రౌండ్ (జోన్-2 ఈస్ట్ కోస్ట్)ను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి విజయవాడ, ఎం. పి. ఈ. డి. ఎ జాయింట్ డైరెక్టర్ విజయ్ కుమార్ యారగల్ ప్రసంగించారు. వి. పద్మనాభం ఎం. డి. ఎస్.ఎస్.ఎఫ్, మాజీ ఎస్ ఈఎఎల్ జాతీయ అధ్యక్షుడు, వైజాగ్ ఫిషరీస్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పి. లక్ష్మణరావు, మహేశ్ నెక్కంటి సీఫుడ్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్, విశాఖపట్నం ఆర్ సి సిఎం ఎఫ్ ఆర్ఐ ప్రిన్సిపల్ సైంటిస్ట్ & హెడ్ డాక్టర్ జో కె. కిజకుడాన్ నాగహనుమాన్ ఫిష్ ప్యాకర్స్ సిఈఓ యు.వి. రామకృష్ణ ఈ కార్యక్రమంలో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాసెసింగ్ టెక్నాలజిస్ట్ డాక్టర్ రమ్య కుమారి & శ్రీ కోటేశ్వర్, ఎం. పి. ఈ. డి. ఎ, షిఫ్ నెట్, ఎఫ్ సిఐ, రాష్ట్ర మత్స్య శాఖ, ఆంధ్రప్రదేశ్ నుండి ప్రధాన విలువ ఆధారిత ఎగుమతిదారుల నిర్వహణ అధికారులు పాల్గొన్నారు. తూర్పు తీరానికి చెందిన ఇరవై మంది నైపుణ్యం కలిగిన సముద్ర ఆహార నిపుణులు వైజాగ్‌లో జరిగిన ఇంటర్-స్టేట్ స్కిల్ ఒలింపియాడ్‌లో పాల్గొని రొయ్యలు, స్క్విడ్ %ಬ% తిలాపియా నుండి 10 విలువ ఆధారిత సముద్ర ఆహార ఉత్పత్తులను తయారు చేశారు. సముద్ర ఆహార పరిశ్రమ మరియు మత్స్య సంస్థల నిపుణులతో కూడిన నలుగురు సభ్యుల ప్యానెల్ ఈ నైపుణ్య ఒలింపియాడ్‌ను మూల్యాంకనం చేసింది. ఈ ఒలింపియాడ్‌ను మత్స్య శాఖ, నియంత్రణ అధికారులు, పరిశోధకులు, ఎగుమతిదారులు, ప్రాసెసింగ్ కార్మికులు , విద్యార్థులు సహా కేంద్ర మరియు రాష్ట్ర సంస్థల అధికారులు వీక్షించారు. సీఫుడ్ వాల్యూ అడిషన్, ప్రిలిమినరీ రౌండ్ (జోన్-2 ఈస్ట్ కోస్ట్) పై జరిగిన మొదటి ఇంటర్-స్టేట్ స్కిల్ ఒలింపియాడ్ విజేతలను ఎంపిఇడిఎ కార్యదర్శి ముగింపు కార్యక్రమంలో ప్రకటించారు. తరుణ్ కిషోర్ బెహెరా, అతాను చౌదరి, సంధ్యా రాణి పాలపర్తి, ప్రోబింగ్ చంద్ర గోష్, డి. అనిత మొదటి,ఇంటర్-స్టేట్ స్కిల్ ఒలింపియాడ్‌లో రెండవ, మూడవ, నాల్గవ మరియు ఐదవ స్థానాలను గెలుచుకున్నారు మరియు సర్టిఫికెట్లు, మెమెంటోలు మరియు నగదు బహుమతిని అందుకున్నారు. స్కిల్ టెస్ట్‌లో

పాల్గొన్న అన్ని సీఫుడ్ నిపుణులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్‌లను అందజేశారు. విలువ ఆధారిత సముద్ర ఉత్పత్తులను రుచి చూసే కార్యక్రమం నిర్వహించారు. భారతదేశంలో తొలిసారిగా మత్స్య విలువ జోడింపు రంగంలోని నిపుణులను గుర్తించడానికి స్కిల్ ఒలింపియాడ్‌ను నిర్వహించినందుకు ఎం.పి.ఈ.డి.ఎకి పాల్గొన్నవారు కృతజ్ఞతలు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎం.పి.ఈ.డి.ఎ నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి నైపుణ్య శిక్షణల శ్రేణి దేశంలోని మత్స్య నిపుణులలో విలువ జోడింపు నైపుణ్యాన్ని మెరుగుపరచడంలో ప్రభావవంతంగా ఉందని మరియు నైపుణ్య ఒలింపియాడ్‌ను నిర్వహించడానికి ఎం. పి. ఈ. డి. ఎ చొరవ నిపుణుల నైపుణ్యాన్ని పెంపొందించడంలో మరింత సహాయకరంగా ఉంటుందని మూల్యాంకన ప్యానలిస్టులు అభిప్రాయపడ్డారు.